ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 13 జులై, 2024 | పేజీలు : 05

## పెండింగ్ స్కాలర్‌షిప్ ఎప్పుడిస్తారు?



ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : పెండింగ్ స్కాలర్ షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని ఏబివిపి వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్ అన్నారు. ఏబివిపి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్నటువంటి రూ. 7వేల కోట్ల ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా కలెక్టరేట్ ముట్టడించారు. అనంతరం పోలీసులు కలెక్టర్ ముట్టడిని భగ్నం చేసి విద్యార్థి సంఘాల నాయకులను స్థానిక పోలీస్ స్టేషన్ తరలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు విద్యార్థులకు మోసపూరిత హామీలు ఇచ్చి పేద విద్యార్థులకు మోసపూరిత హామీలు ఇచ్చి పేద విద్యార్థుల ఓట్లు దన్నుకోని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గద్దెనెక్కి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు విద్యార్థులకు ఎటువంటి న్యాయం చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్నటువంటి రూ. 7వేల కోట్ల స్కాలర్ షిప్, ఫీజు రియాంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకం రాకేష్, బెల్లం కార్తీక్, ఎస్ఎఫ్‌డి జిల్లా కన్వీనర్ తిప్పారావు, గణేష్, వర్ధన్నపేట నగర కార్యదర్శి గొరుకంటి శివమని, కార్యకర్తలు కిరణ్, శశి, చందు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే భవిష్యత్తు

## క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి : క్రాంతి వల్లూరు



ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధిః ఇస్నాపూర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆకస్మికంగా తనఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు చదువుతోనే భవిష్యత్తని , పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, విద్యార్థి దశలో కష్టపడి చదివితేనే భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థులకు ఉద్బోందించారు. పాఠశాల ల్లోని కిచెన్ షెడ్ స్టోర్ రూమ్ భోజనశాలను ఆమె పరిశీలించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. వంట గది ,స్టోర్ రూమ్ భోజనశాల పాఠశాల ఆవరణలో పరిశుభ్రత పచ్చదనం పెంపొందించాలన్నారు. కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఇప్పటి నుండి విద్యార్థులు పోటీ పరీక్షలకు అనుగుణంగాఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యం సాదించేందుక కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో రిజ్లింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు ఇప్పటి వరకు 11 సార్లు రిజ్లింగ్ స్టేట్ చాంపియన్షిప్ రెండు సార్లు నేషనల్ మెడల్స్ పొందినట్లు పాఠశాల రిజ్లెంగ్ కోచ్ ప్రియాంక కలెక్టర్కు తెలిపారు. పాఠాలలో అండర్ 14 నుండి 17 సంవత్సరాలు వయస్సు గల విద్యార్థులు ఉన్నారని వారికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని క్రీడలు, విద్యార్థి మానసికోలాసానికి దోహదంచేస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన నిరుపేద విద్యార్థులకు అన్నిరకాలుగా తీర్చిదిద్దడానికి గురుకుల పాఠశాలల ద్వారా ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అదికారి దేవుజా తహసీల్దార్ రంగారావు కళాశాల ఆర్సి భీమయ్య, ప్రిన్సిపల్ యోగేందర్, లక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు ఎంపిడిఓ యాదగిరి ఎంపిఓ హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు



ప్రజాపక్షం/స్టేషన్‌ఘన్‌పూర్: అర్హులైన ప్రతీ ఒక్కరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం చిల్పూర్ మండల కేంద్రంలోని శేషాద్రి నిలయం ఫంక్షన్ హాలులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కాగా చిల్పూర్ మండలానికి చెందిన 74 మంది లబ్ధిదారులకు రూ.74.08 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులు, 26 మందికి సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు రూ. 7.27 లక్షల చెక్కులనువారు అందచేశారు. అనంతరం మాట్లాడుతూ.. అభివృద్ధి పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందని విమర్శించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధిని ఎక్కడా ఆపడటం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిందన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధిని ఎక్కడా ఆపడం లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం గత పదేళ్లలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదన్నారు. చిల్పూరు మండల కేంద్రంలో పలు ముఖ్యమైన రోడ్ల నిర్మాణంతోపాటు మండలంలోని ప్రభుత్వ కాచిల్పూరు గుట్ట దేవస్థాన మాజీ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులు అరికట్టండి



### ముగ్గురిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు

ప్రజాపక్షం/భీమదేవరపల్లి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురిపై ఎస్ఎసిఎస్టి అట్రాసిటీతో పాటు మరో నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదైంది. శుక్రవారం గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన బొల్లంపెల్లి రాజు ఆదే గ్రామానికి సిరికొండ గోపాల్, సిరికొండ భూమయ్య, సిరికొండలక్ష్మీ లపై దూషించి దాడికి యత్నించారని ఫిర్యాదు చేసాడు. బాధితుడు పిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు.. గ్రామంలో భూ పంచాయితీ జరుగుతుండగా అక్కడే ఉన్న రాజును గోపాల్, భూమయ్య, లక్ష్మీ దూషించారు.కులం పేరుతో తిడుతూ తనపై దాడిచేసే ప్రయత్నం చేసారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ములుకనూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు. కాగా దళితులపై దాడులను నాయకులు డ్యాగల సారయ్య ఖండించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులుచర్యలు చేపట్టాలని కోరారు. చెప్యాల ప్రభాకర్, రేణికుంట్ల బిక్షపతి, తూముల సదానందం, మాట్ల వెంకటస్వామి, గజ్జెల రమేష్, బొల్లంపెల్లి రాజు, పచ్చునూరి సందానందం, ప్రేమ్ రాజ్, తాడూరీ చిరంజీవి ఉన్నారు.

# సమాజ సేవలో మమేకం కావాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** సమాజ సేవలో ప్రతి ఒక్కరు మమేకం కావాలని లయన్స్ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, లయన్ చీదర మహేష్ కూతురు వైష్ణవిల జన్మదినం సందర్భంగా తొర్రూరు లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథిధిగా పాల్గొన్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని, అందులో భాగంగా సమాజ సేవలో పాల్గొని సంతృప్తికరమైన జీవితాన్ని గడపాలన్నారు. తొర్రూరు లయన్స్ క్లబ్ గత 40 సంవత్సరాలుగా అనేక సమాజహిత కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, ఇలాంటి కార్యక్రమాలను మునుముందు కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో జోనల్ చైర్మన్ రేగూరి శ్రీదేవి, రేగూరి వెంకన్న, దామెర సరేష్, రవీందర్ రెడ్డి, కుమారస్వామి, జగదీష్, బోనగిరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** మండలంలోని కర్కాల గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సెగ్గెం రాంమూర్తి అనారోగ్యంతో మృతి చెందడంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈసందర్బంగా సోమయ్య మాట్లాడుతూ రాంమూర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారిలో అగ్రగణ్యుడన్నారు. ఆయన మృతి కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మండల కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, చెవిటి సధాకర్, బొమ్మనబోయిన వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎర్ర వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, హరీష్ రెడ్డి, కిషన్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిహెచ్. మాధవి అన్నారు. శుక్రవారం మండలంలోని నాంచారి మడూరులో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ విద్యార్థులు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి తమ పరిసరాలను శుభ్రం చేసుకోవడమే కాకుండా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. హరి ప్రసాద్, విక్టోరియా, అద్యాపకులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మహిళా కానిస్టేబుల్



**ప్రజాపక్షం/కొత్తగూడ:** శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మంత్రి సీతక్క ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి సీతక్కకు వినతులు ఇవ్వడానికి కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు పెద్ద ఎత్తున హజరయ్యారు. ప్రజా దర్బార్ విషయాన్ని తెలుసుకున్న బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు మంత్రి సీతక్కకు తన సమస్యను తెలియపర్చేందుకు వచ్చారు. తన వాహనం నుండి రైతు వేదికకు రావడానికి ఇబ్బందులు పడుతున్న దివ్యాంగురాలిని చూసిన మహిళ కానిస్టేబుల్ సుమలత మరో కానిస్టేబుల్ సౌబాగ్య సహాయంతో ఎత్తుకెళ్ళి మంత్రి వద్దకు తిసుకెళ్ళారు. వారు చేసిన సహాయనికి అక్కడ ఉన్న ప్రజలు కోనియాడుతూ మీ సేవకు సలాం అంటు అబినందించారు.

# యువజన నాయకుడు రాకేష్‌రెడ్డికి అభినందనలు




**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ ఎమ్మెల్యే సమక్షంలో రాకేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గడ్డం రాకేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సమక్షంలో శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోనీ క్యాంప్ కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయుముద్దీన్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, సత్యం గౌడ్, రింగుల ప్రసాద్, జడ్పిటిసి బాబ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణంలొగ్రామ ప్రజలందరూ వివిధ హాస్పిటల్ వారు అందిస్తున్నటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ పాలకవర్గం సమక్షంలో హైదరాబాద్ కు చెందిన మమత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణ గ్రామాలలో నిర్వహిస్తున్న వివిధ ఉచిత వైద్య శిబిరాలను సంప్రదించి వైద్యానికి సంబంధించిన మందులు తీసుకోవాలన్నారు. మమత ఆసుపత్రి యాజమాన్యం మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగాఆపరేషన్ నిర్వహిస్తామని వారు సూచించారు అనంతరం వన మహోత్సవంలో భాగంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. మున్సిపల్ కమిషనర్ జైతురాం నాయక్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, తాజా మాజీ జెడ్పిటిసి బాబ్యా నాయక్, కౌన్సిలర్లు ఇస్రాసిదిక యాదగిరి, రామచందర్, నాయకులు పంబల బిక్షపతి, రింగుల ప్రసాద్, షేక్ హుస్సేన్, మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మున్సిపాలిటీ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు దుబ్బాక మున్సిపాలిటి చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి తెలిపారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో నూతనంగా తవ్వించిన బోరుకు మోటారు బిగించి శుక్రవారం మున్సిపాలిటీ కమిషనర్ రమేశ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ....మున్సిపాలిటీలో తాగు నీటి సమస్య లేకుండా పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు గాజుల తిరుపతి, గోనె మధు తదితరులు ఉన్నారు.

# ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్య హేయమైన చర్య

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** భద్రాద్రి కొత్తగూడ జిల్లా అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య సభ్య సమాజంలో హేమమైన చర్య అని తెలంగాణ రాష్ట్ర ఎస్సి ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు . శుక్రవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామంలోని మృతుడు ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరమర్శించారు . ఈ సందర్బంగా ఎస్సి ఎస్టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రక్షించే వారికే రక్షణ లేకుండా పోయిందని 75 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో ఎస్సి ఎస్టిలకు భద్రత లేకుండా పోయిందన్నారు . ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన నాలుగురు కానిస్టేబుల్స్‌తో పాటు సిఐ జితేంధర్‌రెడ్డి ని సస్పెండ్ చేయడమే కాకుండా ఉద్యోగము నుండి శాశ్వతముగా తొలగించాలని డిమాండ్ చేశారు . ఎస్సిఎస్టి కమీషన్ ద్రోహులను వదిలి పెట్టకుండ కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకుంటుందని ఎస్సిఎస్టిలకు రక్షణ చేపడుతామని తెలిపారు . మృతుని కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అందే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు తీసుకుంటమని చెప్పారు . ఈ కార్యక్రమంలో నల్లబెల్లి తహసిల్ధార్ బి.రాజేష్ ,కమీషన్ సభ్యులు ప్రవీణ్ ,రాంబాబు ,లక్ష్మి నారాయణ ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి ,నాయకులు వక్కల చంద్రమౌళి ,దళిత సంఘాల నాయకులు బోట్ల నరేష్ ,బట్టు సాంబయ్య ,గుండాల రాయకొమురు తదితరులు పాల్గోన్నారు .

# ఎస్సీ, ఎస్టి కమిషన్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ కార్పోరేటర్ జోరిక రమేష్ ఆద్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రేణుకుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్,నేనావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మి నారాయణలు హన్మకొండలోని ర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో జోరిక రమేష్ కలిశారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలని, అలాగే నిందితులైన సీఐ జితేందర్ రెడ్డిని, బాధ్యులైన కానిస్టేబుళ్లను సర్వీస్ నుండి తొలగించాలని కోరారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిగే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రమేష్ తో పాటు మేడ రంజిత్, బైరపాక ప్రశాంత్, కాడపాక రాజేందర్, పొలపల్లి రామ్మూర్తి, మాలకుమ్మరి పరుశరాములు, సరికొమ్ముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీతమ్‌కు ఘన సన్మానం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపడుతున్న నగరగిరి ప్రీతమ్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలిసి పలువురు సన్మానించారు.65 డివిజన్ అధ్యక్షుడు ఎస్సీ సెల్ పోలెపాక అశోక్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఆరూరి సాంబయ్య, హన్మకొండ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ, ఉపాధ్యక్షుడు నందిపాక భాస్కర్, కార్యదర్శి హీరా మహేందర్, ప్రధాన కార్యదర్శి ఎర్ర ప్రకాష్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, కాజీపేట మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మంద రమేశ్, ఎల్లాపూర్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎర్ర పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీరన్నస్వామి బోనాలకు ఆహ్వానం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఈనెల 17న తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా కరీమాబాద్‌లో బీరన్న స్వామి దేవస్థానం కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగే బీరన్న బోనాల పండుగకు హాజరు కావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా బోనాల పండుగకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను దేవస్థానం కమిటీ అందచేసింది.

# డ్రైవర్ల సమస్యలు పరిష్కరిస్తా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ది కాకతీయ ఖని లారీ డ్రైవర్ల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా చిత్తారి వీరాస్వామి, సెక్రటరీగా బొజ్జపల్లి సమ్మయ్య, ఉపాధ్యక్షులు ఎ.రమేష్, కోశాధికారిగా కొర్ర పూర్ణచందర్, జాయింట్ సెక్రెటరీగా కోల సంపత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు చిత్తరి వీరస్వామి మాట్లాడుతూ డ్రైవర్ల సమస్యలపై శక్తి వంచన లేకుండా నా వంతుగా కృషి చేస్తానని, నాపై నమ్మకం ఉంచి నా ఎన్నికకు సహకరించిన లారీ డ్రైవర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కార్యకర్తల కుటుంబాలను కాపాడుకుంటా




ప్రజాపక్షం/ఆత్మకూరు : ఆత్మకూరు మండలం లోని కొత్తగట్టు గ్రామానికి చెందిన కోరుకొప్పుల సదానందం తండ్రి కొద్దిరోజుల క్రితం అనారో గ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటం వద్ద నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసే కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఆర్థికంగా ఆదుకుంటామని చల్లా ధర్మారెడ్డి అన్నా రు. మాజీ ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతిని ధులు, నాయకులు ఉన్నారు.

## నాగరాజును ఎన్‌కౌంటర్ చేయాలి

ప్రజాపక్షం/జఫర్‌గడ్: ఇద్దరు గిరిజన దంపతు లను అతికిరాతకంగా చంపిన ప్రేమోన్మాది నాగ రాజును వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని తెలం గాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ చెన్నారావు పేట మండలంలోని గుండెంగా గ్రామంలో 16 చింతల్ తండాలో ప్రేమోన్మాది నాగరాజు అతి కిరాత కంగా ప్రవర్తించి గిరిజన అమ్మాయిని ప్రేమ పేరుతో మోసం చేసి లొంగకుంటే ఆమె తల్లిదం డ్రులైన శ్రీనివాస్, సుగుణ దంపతులను వేట కొడ వలితో నరికి చంపి దీపిక, ఆమె సోదరుడినిపై దాడిచేసి గాయాల పాలు చేసిన దండగుడిని ఎన్ కౌంటర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారినా చట్టాలు కొత్తవి చేసినా గిరి జన బిడ్డలపై అడుగడుగునా దుండగులు దాడులు చేస్తూనే ఉన్నారన్నారు. నిందితుడికి కఠిన శిక్ష విధించాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## కొత్తగూడకు ప్రథమ బహుమతి



ప్రజాపక్షం/కొత్తగూడ: మహబూబాబాద్ జిల్లా స్థాయిలో జరిగిన యాదవ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలో కొత్తగూడ మండలానికి ప్రథమ బహు మతి లభించింది. టీం కెప్టెన్ లెంకలపల్లి శ్రీనివాస్, వైస్ కెప్టెన్ ననుబోతుల లింగన్నలు తెలిపిన వివ రాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా 20 యాదవ టీం లు పోటీలో పాల్గొన్నాయని అన్నారు. మొదటి బహుమతిని కైవసం చేసుకున్న కొత్తగూడ యాదవ టీం ను యాదవ సంఘం నాయకులు కోమ్మనబో యిన వేణు, బండి రాజమౌళి, తోటకూరి మధు, గద్ద ఆశోక్,యాకన్న, బండి మల్లేష్, రంజీత్ తదిత రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఓరు గంటి సారయ్య అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరా మర్శించి 10,000రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

# అసైన్డ్‌భూముల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌లు!



ప్రజాపక్షం/కొల్చారం: మండలంలోని దుంపలకుం టలో పుట్టగొడుగులా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా చూసీచూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారన్న ఆరో పణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ మధ్యకా లంలో దుంపలకుంట లోని అసైన్డ్ భూమిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా కమర్షియల్ కాంప్లెక్స్ లు విచ్చ లవిడిగా నిర్మాణం జరుగుతున్నాయి. గ్రామ పంచా యతీ కార్యదర్శి నోటీసులు జారీ చేసినప్పటికీ వాటిని బె కతర్ చేస్తూ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని స్థాని కులు చెబుతున్నారు. అక్రమ నిర్మాణదారులకు ఎవరి అండ దండలు ఉన్నాయో అంతు చిక్కడం లేదు అని పలు వురు ఆరోపిస్తున్నారు దుంపలకుంట చౌరస్తాలోని మెదక్ జోగిపేట రహదారి పక్కన అనుమతులు లేకుండా 9 వ్యాపార దుకాణాలు పై అంతస్తు లో గృహ నిర్మాణాలు చేపడుతున్నారు. దీనికి సంబంధించి గ్రామ పంచాయతీ అధికారి రెండుసార్లు ప్రభుత్వ ఆదేశాను సారం నోటీసులు జారీ చేసినప్పటికీ పట్టించుకోకుండా గ్రామ పంచాయతీ అధికారి నీ బెదిరిస్తూ తన ఇష్టాను సారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాల పక్కన ఇరువైపులా వర్షపు నీరు నిలిచి వెనకాల ఉన్న ఇళ్లలోకి వెళ్లలేని దుస్థితి నెలకొన్న ప్పటికీ అలాంటివి ఏవి పట్టించుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. దుంపలకుంట లోని మెదక్ జోగిపేట్ ప్రధాన రహదారికి ఆనుకొని 9 షటర్ల కాంప్లెక్స్ నిర్మాణం కొనసాగుతున్న విషయమై పంచాయతీ కార్య దర్శి శ్రీనివాసును వివరణ కోరగా ఇదివరకే ఈ షెట ర్లకు సంబంధించి రెండుసార్లు నోటీసులు ఇవ్వడం జరి గిందని అన్నారు. ప్రభుత్వ నోటీసులను పట్టించుకో కుండా నిర్మాణాలు చేస్తున్న వారిపై ఉన్నత అధికారు లకు ఫిర్యాదు చేస్తానని పంచాయతీ కార్యదర్శి శ్రీని వాస్ వెల్లడించారు. అక్రమ నిర్మాణాలకు అసైన్డ్ భూమి సరైనది కాదని తెలిసిన అయినా ఎవరి ఆధి పత్యం ఎవరి అధికారం చూసి ఇలాంటి అక్రమ నిర్మా ణాలు చేపడుతున్నారు. అర్థం కావడం లేదు అని పలు వురు ఆరోపిస్తున్నారు. గ్రామాలలో సొంత భూమి ఉండి ఇల్లు నిర్మించుకోవడానికి పంచాయతీ కార్యద ర్శులు ప్రభుత్వపరంగా నానా ఇబ్బందులు పెడుతు న్నారు. అలాంటిది ఈ అక్రమ నిర్మాణదారులకు ఎలా అనుమతులు ఇస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాల కు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా బిల్లా సుధీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/రాయపర్తి:మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయ కులు బిల్లా సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం బి ఆర్ ఎస్ నాయకులు నిర్వహించారు.కేక్ కట్ చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గారే నర్సయ్య, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు, సోషల్ మీడియా అధ్య క్షుడు అశ్రఫ్ పాషా, పార్టీ యూత్ నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చిర్వేర్ సాయి గౌడ్, దాసరి శ్రీను, ఎండీ మన్నాను, ఐత రవి, కిషోర్, నరేష్, సలీం, బషీర్, కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు

ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: భారత విద్యార్థి ఫెడ రేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్ఎఫ్ ఐ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యా లయం ముట్టడించడం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఐటిఐ నుండి విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్ట రేట్ ముందు విద్యార్థులు బైటాయించి పెండింగ్ స్కాల ర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, పెరి గిన ధరలకనుగుణంగా స్కాలర్షిప్ మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని విద్యార్థులు పెద్ద ఎత్తున నినా దాలు చేశారు. అనంతరం డిఆర్ఓ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.రాజేష్ మాట్లాడుతూతె లంగాణ రాష్ట్రములో విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంటెర్స్మెంట్ స్కాలర్షిప్ 2019 నుండి ఇప్పటి వరకు బకాయిలు పేరుకొని ఉన్నాయి. 20192020 800 కోట్లు, 20212022 43 కోట్లు, 20222023 2958.57 కోట్లు రూపాయలు ఫీజులు బకాయిలు ఉన్నాయి. ప్రభుత్వం విద్యార్థులు ఆందోళనలు చేసిన ప్పుడుటోకెన జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయడం లేదు. ప్రైవేటు యాజమాన్యాలు ఫీజులు రాలేదనే పేరుతో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. ఉన్నత చదువులకు వెళ్లాలనే విద్యార్థులు తల్లిదండ్రులు సర్టిఫె కెట్స్ కోసం వడ్డీలకు అప్పులు చేస్తున్న దుస్థితి తెలం గాణ రాష్ట్రంలో నెలకొంది. కళాశాల యాజమాన్యాలు కూడా కళాశాల నడపడానికి బయట నుండి అప్పులు తెచ్చి నడుపుతున్న పరిస్థితి ఉంది . ప్రభుత్వం బకా యిలు విడుదల చేయకపోవడంతో కళాశాలలు మూత వేసే పరిస్థితి ఉందని వాపోతున్నారు. తక్షణమే పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలన్నారు. సంక్షేమ హాస్టళ్లో విద్యార్థులకు పెరిగిన ధరలకు 3500 చార్జీలు పెంచాలి అద్దె భవనంలో ఉన్న గురుకులాల హాస్టళ్లో సొంత భవనాలు, నిర్మించాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. గర్ల్స్ కన్వీ నర్ వాణి, కో కన్వీనర్ సాక్షి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు రజనీకాంత్ జిల్లా కమిటీ సభ్యులు రవి కిరణ్, విష్ణు వర్ధన్ హరీష్, నాయకులు ప్రశాంత్ ,మహేష్ రాము, విద్యార్తులు పాల్గొన్నారు.

## పుల్కల్ నూతన ఎస్ఐగా పాటిల్ క్రాంతికుమార్




ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: పుల్కల్ ఉమ్మడి మండల నూతన ఎస్సైగా పాటిల్ క్రాంతి కుమార్ శుక్ర వారం నాడు పదవి బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మండలంలో శాంతి భద్రతలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తామన్నారు. ఉమ్మడి మండల ప్రజలు పుల్కల్ పోలీసులకు సహరించాలన్నారు. ఉమ్మడి పుల్కల్ మండలాలలో ఎక్కడైనా అవాంచ నీయ సంఘటనలు చేసుకుంటే తమకు వెంటనే సమాచారం అందించా లని ఆయన అ న్నారు. ఆట్టి సమ స్యల పరిష్కరం కోసం తమ వంతు కృషి చేస్తామని ఆ యన అన్నారు. అట్టి సమస్యల పరిష్కరం కోసం తమ వంతు కృషి చేస్తామని ఆ యన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బ ంది పాల్గొన్నారు.

## ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం లోని అల్ప సంఖ్యాక వర్గాల వారు విదేశాలలో పై చదువుల నిమిత్తం సిఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా పోస్టు గ్రాడ్యు యేట్/ డాక్టరల్ స్టడీస్ కొరకు అమెరియా, ఆస్ట్రేలియా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిల్యాండ్, సింగపూర్ దేశా లలో చదువుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబ డుతున్నాయని ములుగు జిల్లా మైనారిటీల సంక్షేమాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 2020 నుండి జూన్ 2020 కాలంలో (స్ప్రింగ్ సీజన్) అడ్మిషన్ తీసుకున్న అర్హత కలిగిన అభ్య ర్థులు వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ నందు సమర్పించిన దరఖాస్తు, జతపత్రాలు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, ములుగు కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తులు ఆన్‌లైన్ నమోదు చేయాలన్నారు. వివరాలకు జిల్లా మైనారిటీల సంక్షేమాధికారి కార్యాలయం నందు సంప్రదించాలని కోరారు.

## బస్సును ఢీకొన్న లారీ



ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: అతివేగంగా ప్ర యాణిస్తున్న లారీ బస్సును ఢీకొన్న సంఘటన మల్లం పల్లి పందికుంట మధ్యలో ఉన్న ఫారెస్ట్ రిసెర్చ్ సెంటర్ వద్ద చోటు చేసుకుంది. వివ రాల్లోకి వెలితే అద్దె ఎక్స్‌ప్రెస్ బస్సు 33 మంది ప్రయాణికులతో హన్మకొండకు వస్తుండగా పంది కుంట మల్లంపల్లి మధ్య ఫారెస్ట్ రిసెర్చ్ సెంటర్ వద్ద బస్సు రోడ్డుకు ఎడమవైపు వెళుతుండగా మరొక లారీని బోయపల్లి మహేష్ అనే డ్రైవర్ అతివేగంగా వ్యతిరేక దిశలో వస్తుండడాన్ని గమనించిన డ్రైవర్ బస్సును నిలిపేశాడు. అయి నప్పటికీ బస్సును లారీ ఢీకొంది. బస్సులోని 15 మంది ప్రయాణికులకు,బస్సుకండక్టర్‌కు తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు ప్రమాద స్థలాన్ని సందర్శించి గాయపడ్డ 15 మంది ప్రయాణికులను 108 ద్వారా ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్‌పై ములుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 15 మందిలో ఒకరు ఎంజిఎంకు, ఇద్దరు హన్మకొండ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద స్థలంను ఆర్‌టిసి రీజనల్ మేనేజర్ డి విజయ భాను, డిప్యూటీ ఆర్ఎం కె భానుకిరణ్, వరంగల్ 2 డిపో మేనేజర్ జి సురేష్, వరం గల్ 1 డిపో మేనేజర్ మోహన్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ జోష్న, ఎస్‌టిఐ కుమార్ పరిశీలించారు. ములుగు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

## వైద్య సిబ్బంది అప్రమత్తత



ప్రజాపక్షం / నల్లబెల్లి : గ్రామాల్లో సీజనబుల్ వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ ఐత ప్రకాష్ సూచించారు . శుక్రవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేం ద్రాన్ని ఆకస్మికంగా తనీకి నిర్వహించి మండలంలోని ఆరోగ్య సమస్యలను వైద్యాధికారి అచార్యను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రకాష్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని గ్రామాలలో సీజనబుల్ వ్యాధులు ప్రబలితే వెంటనే స్పందించి జాగ్రత్త చర్యలు చేపట్టాల న్నారు . ఫార్మసిస్టు ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## 'కుడా' చైర్మన్‌ను కలిసిన నాయకులు



ప్రజాపక్షం/ఆత్మకూరు: కుడా చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఇను గాల వెంకట్‌రాంరెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ మా జీ ప్రజాప్రతినిధులు మ ర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ మాజీ ఎంపీటీసీ బీరం రజనీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, చౌల్లపల్లి మాజీ సర్పంచ్ కంచ రవికుమార్ ఉన్నారు.

## కౌన్సిలర్ల సంబురం

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఆశాడమాసంలో ఆడవాళ్లు అతి ఎక్కువగా ఇష్టపడేది మేదీ. మేదీ చేతులకు పెట్టుకొని సంబుర పడతారు. శుక్రవారం జనగామ మున్సిపాల్టీకి చెందిన పలువురు మహిళ కౌన్సిలర్లు రాజకీయాలకు అతీతంగా మేదీ పండగ జరుపుకున్నారు. మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి నివాసంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపికి చెందిన మహిళ కౌన్సిలర్లు మేదీ పెట్టుకున్నారు. మార్కెట్ మాజీ ఛైర్ పర్సన్ బండ పద్మారెడ్డి, కౌన్సిలర్లు వాంకుడోతు అనిత, మల్లిగారి చంద్రకళ, ఊడుగుల శ్రీలత తదితరులు మేదీ పెట్టుకొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## 14న ఉచిత వైద్యశిబిరం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ఈనెల 14వ తేదీన లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య ఆరోగ్య పరీక్ష శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్‌లు లయన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి, లయన్ కలువల భాస్కర్‌రెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని హైధరాబాద్ రోడ్డులో గల ఏకశిల పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించే శిబిరంలో సాధారణ పరీక్షలతోపాటు ఎముకలు, కీళ్లు, కిడ్నీ, ఊపిరితిత్తులు, నరాలు, చిన్నపిల్లల వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, తదితర వ్యాధులకు సంబంధించి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి అవసరార్ధులకు కొంత మేరకు మందులు ఉచితంగా ఇస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## రోడ్లపై వాహనాల తనిఖీలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లాను ఇప్పటికే గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా ఖాఖీ బాస్ సుధీర్ రాంనాధ్ కేకన్ ప్రత్యేక దాడులు నిర్వహిస్తూ చర్యలు చేపడుతున్నారు. యువత మత్తుకు బానిస అవుతున్నారని దానిని అరికట్టేందుకు ఎస్పీ జిల్లాకు ఏవిధంగా మత్తు పదార్ధాలు చేరనివ్వకుండా వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. జిల్లాలోకి ఏమార్గాన మత్తు పదార్ధాలు చేరనివ్వకుండా ప్రతీ అధికారి చొరవ తీసుకోవాలని సూచించారు.

## టీచర్‌పై కేసు నమోదు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** మహిళా హెచ్‌ఎంను దూషించడంతో కేసు నమోదు చేసినట్లు పాపన్నపేట ఏఎస్ఐ సంగన్న తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, మండల పరిధి లోని ఎంకెపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో టీచర్‌గా పని చేస్తున్న ఎల్లం ఇటీ వల తూప్రాన్ మండలానికి బదిలీ అయ్యారు. ఎల్‌పీసీ తీసుకోవడానికి కొ డుపాక కాంప్లెక్స్ ప్రధా నోపాధ్యాయురాలు కె.ఆరోగ్యం వద్దకు వచ్చి క్యాజువల్ లీవులు తక్కువగా వినియోగించుకున్నట్లు నమోదు చేయాలని కోరాడు. సెలవులను ఆన్ లైన్ చేస్తున్నందున నమోదు చేయడం కుదరదని తెలిపారు. దీంతో ఎల్లం ఆగ్రహం వ్యక్తం చేస్తూ దూషించినట్లు హెచ్ ఎం ఫిర్యాధు చేయగా, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగండి



**ప్రజాపక్షం/ కమలాపూర్:** మండలంలోని గూడూరు, మర్రిపల్లిగూడెం జిల్లా వరంగల్ డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా, నవక్రాంతి ఉత్పత్తిదారుల సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న భారత సుస్థిర పత్తి యాజమాన్య పథకం సిబ్బంది బి. రాజేందర్ మాట్లాడుతూ.... బిసిఐ ప్రాజెక్ట్‌లోని మహిళలకు జీవనోపాదులు పెంపొందించేందుకు తమ వంతు సహకారాన్ని అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. మహిళలు వారు ఆదాయం పొందడానికి కుట్లు, అల్లికలు, కూరగాయాల సాగు, పండ్ల మొక్కల పెంపకం, కంప్యూటర్ శిక్షణ వంటి కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని మహిళలకు వివరించారు. వీటితో పాటు మహిళలు పురుగు మందుల పిచికారీ సమయంలో ఆయా ప్రాంతాలకి దూరంగా ఉండాలని, సంతులిత పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసిఐ సిబ్బంది శ్రీనివాస్, కెపాసిటి బిల్డింగ్ ఆఫీసర్ శ్రీదేవి, చార్టర్డ్ అకౌంటెంట్ కళ్యాణి పాల్గొన్నారు.

# మానవ మనుగడకు చెట్లే ఆధారం

### ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



**ప్రజాపక్షం/ కమలాపూర్:** మానవ మనుగడకు చెట్లే ఆధారమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. కమలాపూర్ బిజెపి పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమం చేపట్టగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులుతో కలిసి మొక్కలను నాటారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... హరితహర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించడం చాలా సంతోషకరమైనదని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సిఎం కేసీఆర్ ముందు చూపుతో హరితహరం కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో మేలు జరిగిందని, గత ప్రభుత్వం హరితహరం కోసం చాలా నిధులు కేటాయించడం జరిగింది. చెట్లను పెంచడం ద్వారా పల్లెల్లో పచ్చదనంతో ఎంతో ఉల్లాసంగా ఉంటుందని, చెట్లు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో ఉపయోగపడతాయి. చెట్ల ద్వారా వచ్చే గాలి స్వచ్ఛమైనదని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని అన్నారు. ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని అన్నారు. చల్లూరు గ్రామంలో హరితవనాన్ని ద్వారా 21 వేల మొక్కలను మామిడి, జామ తో పాటు అనేక చెట్లను నాటడం జరిగిందని, హరితహారం కార్యక్రమంలో గతంలో భాగంగా మోడల్ పార్క్ లాంటి ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అవార్డు తీసుకున్న చల్లూరు, ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరిని అభినందించారు. వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని వారిపై చర్యలకు డిమాండ్




**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి:** ఆసుపత్రికి వెళ్తే ప్రైవేట్ హాస్పిటల్ కి రండి సూపర్డెంట్ చెపిప సమాదానే ఇదే శుక్రవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆద్వర్యంలో సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఏఓ శ్రీవాణి కి పత్రం డివైఎఫ్ ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు విపరీతంగా ఉన్నాయన్నారు. వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంద కూడా మద్యాహ్నం నుండి ఏ ఒక్కరు కూడా విధుల్లో ఉండకుండా ఇండ్లకు వెళ్లిపోవడం జరుగుతుందన్నారు. దీంతో ప్రజలు వైద్యులు సిబ్బంది లేని కారణంగా ప్రైవేటు ఆసుపత్రిలకు వెళ్లాల్సిన దుస్థితి సదాశివ పేట పట్టణంలో నెలకొంది అలాగే నిత్యం వందల సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తున్నటువంటి ప్రజలకు సరైన టెస్టులు చేయకుండా తూతూ మంత్రంగా టాబ్లెట్లు ఇచ్చి చేతులు దులుపుఉంటున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్సరే స్కానింగ్ డెంగ్యూ ,మలేరియా, టైపాయిడ్, వంటి టెస్టులను నిర్వహించాలన్నారు. అప్పుడే రోగులకు వైద్యం చేసుకోవడానికి ఉపయోగపడుతున్నాయి. కాని ఇవేమి చేయకుండా తూతూ మంత్రంగా చేయడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరెంటెండెంట్ పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలకు సరైన వైద్యం అందడం లేదన్నారు. కాబట్టి వెంటనే సూపరెంటెండెంట్ విదుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో డయాగ్నటిక్ సెంటర్, ను ఆధునికరించి అన్ని పరికరాలను అందుబాటులో ఉండే విధంగా జిల్లా వైద్య అధికారులు చూడాలని కోరారు. డిఎఫ్‌వైఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ శివ పాల్గొన్నారు.

# పర్యావరణంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** పాఠశాల స్థాయి నుండే పర్యావరణంపైఅవగాహన పెంచుకోవాలని జనగామ జిల్లా విద్యాశాఖ అధికారికె రాము అన్నారు. శుక్రవారం జనగామలోని ఏకశీల బిఈడి కళాశాలలో ఎన్‌జిసి ఆధ్వర్యంలో పర్యావరణంపై జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము ముఖ్యఅతిథిగామాట్లాడారు. పర్యావరణంపై ఉపాధ్యాయులు విద్యార్ధులకు అవగాహన పెంచాలన్నారు. నేడు పర్యావరణ అంశం కీలకమైందన్నారు. జిల్లాలోని 10 మండలాల నుండి విద్యార్ధులు పాఠల్గొన్నారు. పోస్టర్ మేకింగ్, కవిత రచణలలో పోటీలు జరిగాయి. పోస్టల్ మేకింగ్‌లో 100 మంది కవితా రచనలో 100 మంది విద్యార్ధులు పాల్గొన్నారు.పోస్టర్ మేకింగ్‌లో బి కీర్తి సేయింట్ మేరీ హైస్కూల్ ప్రథమ బహుమతి గెలుపొందగా రవి తా రచనలో ఆర్ అభినేత్రి కెజిబివి బచ్చన్నపేట విద్యార్థిని ప్రథమ బహుమతి గెలుపొందారు. సేయింట్ మేరీస్ పాఠశాలకు చెందిన తేజస్విని ద్వితియ, కే సిరి ఏకశీల హై స్కూల్ విద్యార్థిని తృతీయ బహుమతి గెలపొందారు.

## సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ రెసిడెన్సియల్ పాఠశాలలో పారిశుద్యం సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిదర్‌రెడ్డి శుక్రవారం ఆశాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శ్రీదర్‌కు వినతిపత్రం అందజేశారు. గత రెండు రోజుల క్రితం సుమారు 10 మంది విద్యార్థులకు ఎలుకలు కరువడంతో భయంతో ఉన్నారని వారికి మెరుగైన వైద్యం అందజేయాలని కోరారు. పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు శశిదర్‌రెడ్డి తెలిపారు.

## మంజీరా విద్యాలయంలో గ్రీన్‌డే వేడుకలు




**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట పట్టణంలోని మంజీరా విద్యాలయంలో శుక్రవారం గ్రీన్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులకు మొక్కల అవశ్యకతపై ఉపాధ్యాయురాలు వాసవి వివరించారు. మానవ మనుగడకు చెట్లు ప్రాణాదారం అని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు గ్రీన్ డేను పురస్కరించుకొని పచ్చటి దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ పుట్టి సురేష్, కరస్పాండెంట్ జితెందర్‌రెడ్డి, సుదాకర్, జయప్రకాశ్, మౌనిక, మీనా, లక్ష్మి ప్రసన్న, భావన, స్వాతితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఓ యువకుడు విద్యుత్‌షాక్‌తో మృతిచెందిన సంఘటన మండలంలోని వనపర్తి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి గ్రామంలో విద్యుత్ లోపం గుర్తించేందుకు ప్రైవేట్ హెల్పర్ కుక్కల మల్లేశం (36) పోల్ ఎక్కాడని ఎల్‌సీ తీసుకోవడంలో ఆలస్యం కావడంతో మల్లేశం పోల్‌మీదే కరెంట్ షాక్‌తో మృతిచెందాడన్నారు. గతంలో కూడా అధికారుల నిర్లక్ష్యం వల్లే ఒకరు చనిపోయారని ఇపుడు మల్లేషం కరెంట్ షాక్‌తో మృతిచెందాడన్నారు. దీంతో డీఈ, ఏఈలకు గ్రామస్థులు దేహశుద్ధి చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు గ్రామస్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులకు, గ్రామస్థులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో వనపర్తి గ్రామంలో మల్లేశం మృతితో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించరేమి?



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ఫీజు రియాంబర్స్‌మెంట్ చెల్లించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టరేట్ ముందు విద్యార్ధులు ధర్నా నిర్వయించారు. అంతకు ముందు నెహ్రూ పార్కు నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం మాట్లాడుతూ గత ఆరేళ్ల నుండి ఉపకార వేతనాలు, ఫీజు రియాంబర్స్‌మెంట్ చెల్లించడం లేదన్నారు. లక్షలాది మంది విద్యార్ధులు స్కాలర్‌సిప్పుల కోసం ధరఖాస్తు చేసుకుంటున్నారని అయినా పాలకులు చెల్లించడం లేదన్నారు. ఏడాదికి 3వేల కోట్ల చొప్పున అవసరం ఉంటాయని బడ్జెట్‌లో కేటాయింపు జరిపినా విడుదల చేయని పరిస్థితి ఉందన్నారు. 2019/20లో800కోట్లు, 2020/21లో 2356 కోట్లు, 2021/22లో 2100 కోట్లు, 2022/23లో 2958.14 కోట్లు, మొత్తంగా 8214.57 కోట్ల బకాయిలు ఉన్నాయన్నారు. విద్యార్దులు ఆందోళనలు చేసినప్పుడు టోకెన్లు జారీ చేయడం తప్ప ట్రెజరీల నుండి ఒక్క రూపాయి విడుదల చేయడం లేదన్నారు. ఉన్నత చదువులకు వెళ్లాల్సిన విద్యార్థులుఇబ్బందులు పడుతున్నారన్నారు.

# రోగులకు పండ్లు పంపిణీ

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** లయన్స్‌క్లబ్ 320 ఎఫ్ జిల్లా పూర్వ గవర్నర్ లయన్ డాక్టర్ సుధాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్ సి కూరెళ్ల ఉపేందర్ గుప్తా, క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ హాజరై ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కందుల అనిల్‌కుమార్ మాట్లాడుతూ రోగులకు చేసేటటువంటి సేవే పరామావధిగా లయన్స్ క్లబ్ ముందుకు సాగుతుందని, డాక్టర సుధాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్, లయన్స్‌క్లబ్ పూర్వ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, లక్ష్మి నారాయణ, ఇమ్మడిశెట్టి కరుణాకర్, వాయినాల సురేష్, రహీం, తదితరులు పాల్గొన్నారు.

# పథకాలు సద్వినియోగం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి పథకాన్ని సద్వినియోగ పరచుకోవాలని 22వ వార్డు కౌన్సిలర్ ముంజాల రవీందర్ అన్నారు. స్థానిక జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని శుక్రవారం జిల్లా సంక్షేమ అధికారి అవంతి ఆదేశానుసారం హనుమాన్ నగర్ అంగన్వాడి సెంటర్ 2లో భూపాలపల్లిలో మిషన్ శక్తి పథకంలో భాగంగా 100 రోజుల ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 22వ వార్డు కౌన్సిలర్ ముంజాల రవీందర్ హాజరై మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ అనూష మాట్లాడుతూ, ఆడపిల్లల విద్య ప్రాముఖ్యత గురించి, లింగ వివక్షత, బాల్యవివాహాల నిషేధ చట్టం, పి సి పి ఎన్ డి టి ఆక్ట్, గర్భిణీలకు ,బాలింతలకు పోషకాహారం తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.డిహెచ్ఈ డబ్ల్యూ సిబ్బంది మమత, సురేష్, కౌన్సిలర్ రేణుక, అంగన్వాడి టీచర్, గర్భిణీలు, బాలింతలు, ఇతర మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం ప్రాథమిక పాఠశాలలో పదోన్నతి,బదిలీల ద్వారా వెళ్ళిన,నూతనంగాపాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్,అమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ దూడపాక రజిత పాల్గొన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో పదోన్నతులు, బదిలీలు సహజమని ఎక్కడ పని చేసినా ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని ఈ కార్యక్రమంను ఉద్దేశించి అతిథులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు కందుకూరి నర్సింహమూర్తి, రాచకొండ భాస్కర్ మరియు బదిలీపై వెళ్లిన మడిపోజు శ్రీదేవి, పరికి కోమల లను, బదిలీపై నూతనంగా పాఠశాలకు వచ్చిన కుమారస్వామి, దేవేంద్ర, జలేందర్, శ్రీధర్, స్వర్ణలత లను సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, రమేష్, దాసరి చంద్రమౌళి, సిఆర్‌పి సతీష్, ఐఆర్‌పి జ్యోతి మరియుతల్లిదండ్రులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# మౌలిక సదుపాయాలు మరిచితిరేమి?

**ప్రజాపక్షం/నర్సంపేట :** ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలుక ల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య(ఏఐఎఫ్‌డిఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఏఐఎఫ్‌డిఎస్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వలన విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే నర్సంపేట డివిజన్‌లో కేంద్రంలో ఉన్నటువంటి హస్టళ్లలో మౌళిక సదుపాయాలు కల్పించి, పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని, ఫీజు రియాంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేసి నిరుపేద విద్యార్థులను ఆదుకోవాలన్నారు.




సమయ పాలన పాటించని ఎస్సి, ఎస్టి, బిసి హస్టళ్ల వార్డెన్‌లపైచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అమ్మ ఆదర్శ పథకాలు డివిజన్ కేంద్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలలోఅమలు చేయాలని అన్నారు. డివిజన్ కమిటి సభ్యులు రాకేష్, వంశీ, అజయ్, కుమార్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రియురాలిని దక్కకుండా చేస్తున్నారనే కోపంతో..

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రేమించిన ప్రియురాలిని తనకు దక్కకుండాచేస్తున్నారనే కోపంతోనే ప్రియురాలి తల్లిదండ్రులు కత్తితో హత్య చేసి, ప్రియురాలిని, ఆమె తమ్ముడిని హత్యాయత్నం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ తెలిపారు. నర్సంపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని 16 చింతల్ తండాకు చెందిన బానోత్ సుగుణ (38) శ్రీను(44) దంపతులకు ఒక కుమార్తె బానోత్ దీపిక, కుమారుడు మదన్‌లాల్ ఉన్నారు. అయితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంగుండెంగ గ్రామానికి చెందిన నింధితుడు మేకల నాగరాజు అలియాస్ బన్నితో ఐదు సంవత్సరాల క్రితం దీపికకు పరిచయం ఏర్పడింది. ప్రేమగా మారింది. హన్మకొండ పింగిళికాలేజీకి దీపిక వెళ్లే సమయంలో నింధితుడు అక్కడేరూమ్‌తీసుకోనిపెయింటింగ్ పనిచేస్తూ ఉన్నాడు. 2023 అక్టోబర్ చివరిలో వీరిద్దరూ హైదరాబాద్‌కు వెళ్లి నవంబర్‌లోజగద్గిరిగుట్ట వద్ద ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఆసయమంలో దీపిక తల్లిదండ్రులు సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదుచేసి, సుబేదారి పోలీసులు వారిద్దరని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆసమయంలో దీపిక నాగరాజుతో పాటే వెళ్లింది. తర్వాత కొంతకాలం హైదరాబాద్‌లో ఉండగా కొన్ని రోజుల క్రితం ఇద్దరి మధ్య చిన్న చిన్న గొడవలు జరగగా నాగరాజుతో ఉండలేనని దీపిక తల్లిదండ్రులకు చెప్పుకుంది. దీపిక తల్లి సుగుణ హైదరాబాద్‌కు వచ్చి దీపికను తీసుకోని వచ్చింది. అప్పటి నుంచి దీపిక తల్లిదండ్రులతో ఉంటుంది. దీపిక తన వద్దకు రాకపోవడంతో ఆమె తల్లిదండ్రులే తన నుంచి వేరే చేస్తున్నారని కక్ష పెట్టుకుని వారిని చంపాలనే ఉద్దేశంతోహైదరాబాద్ నుండి దాదాపు ఐదు నెలల క్రిందట గుండెంగ గ్రామానికి వచ్చి ఆటో కిరాయికి తీసుకోని




నడుపుకుంటూ నెల రోజుల కింద నెక్కొండ గ్రామంలోని అంబేద్కర్ సెంటర్ దగ్గర కత్తులు అమ్ముతున్న వ్యక్తి వద్ద పదునైన కత్తిని కొని, అవకాశం కోసం ఎదురు చూస్తూ తండాకు రెండు మూడు సార్లు పోయి చుట్టుపక్కల ఏరియా చూసి వారు ఎక్కడ ఉంటున్నారు, ఎక్కడ పడుకుంటున్నారు. అనేది రెక్కి చేసుకుని ఈనెల 11వ తేదిన అర్ధరాత్రి 1గంట సమయంలో తాత వద్ద టీవీఎస్ ఎక్సెల్ బండి తీసుకోని ఆ బండిపై 16 చింతల్‌తండాకు వెళ్లి రాత్రి సమయంలో బయట రేకుల కింద రెండు మంచాలలో నిద్రపోతున్న దీపిక, ఆమె తల్లి, తండ్రి శ్రీనులపై విచక్షణ రహితంగా కత్తితో దాడి చేయడంతో అక్కడికక్కడే మృతిచెందారు. దీపిక, తమ్ముడు మదన్‌లాల్‌పై దాడిచేయగా గాయాలతో వారు పరారయ్యారు. అనంతరం నింధితుడు నాగరాజు ఘటన స్థలం నుండి పారిపోవడంతో ఈనెల 11వ తేది అర్ధరాత్రి నెక్కొండ సిఐ, ఎస్సైల ఆధ్వర్యంలో టీం ఏర్పడి నింధితున్ని పట్టుకునుటకు ప్రయత్నించగా వడ్డెపల్లి జంక్షన్ వద్ద నింధితున్ని పట్టుకోని విచారించగా తాను ప్రేమించిన అమ్మాయిని తనకు దక్కకుండా చేసిన కుటుంబాన్ని నాశనం చేయాలనే ఉద్దేశ్యంతో ఒక కత్తిని కొని, ముందుగా రెక్కి చేసికుని పథకం ప్రకారం ఇద్దరిని హత్య చేశానని, మరో ఇద్దరిని హత్య చేసేందుకు ప్రయత్నించనట్లు నాగరాజు ఒప్పుకున్నారన్నారు.మృతుడు శ్రీను తల్లి బానోత్ ఈరమ్మఫిర్యాదు మేరకు నింధితుడు మేకల నాగరాజు అలియాస్ బన్నిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, నెక్కొండ సీఐ, చెన్నారావుపేట ఎస్సై ఉన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకు డిమాండ్

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియాంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుక్క ప్రశాంత్, యార ప్రశాంత్‌లు అన్నారు. కలెక్టరేట్ లో వినతిపత్రాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరేళ్ల నుండి విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజులను ప్రభుత్వం చెల్లించడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి రూ. 14లక్షల మంది విద్యార్థులు స్కాలర్ షిప్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవ



త్సరానికి రూ. 3000వేల కోట్లు అవసరం అవుతుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినోద్, జిల్లా కమిటి సభ్యుడు మహేష్, సాయి, ప్రవీణ్, చందు, ఈశ్వర్, నరేష్, స్వామి, సుధీర్, మానస రక్షిత నిఖిత, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బోధనతోనే గుర్తింపు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** ఉత్తమ విద్య బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని మండల్ నోడల్ అధికారి వర్ధన్నపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు రాపాక సదానందం అన్నారు. మండలంలోని దమ్మన్నపేట ప్రాథమిక పాఠశాలలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం దమ్మన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండ రమేష్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సదానందం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయునీలను సన్మానించి వీడ్కోలు పలికారు. సమావేశంలో సదానందం మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమ విద్య బోధన తోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీమతి విద్యావతి, శ్రీనివాసచార్యులు, అరణజ్యోతి, సుదయ్, శ్రీనివాస్, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బోర్ వెల్స్ కార్యాలయం ప్రారంభం

**ప్రజాపక్షం/కొల్చారం:** మండల కేంద్రం కొల్చారంలో రైతులకు సేవలందించేందుకు పన్నాల వెంకట్ రెడ్డి, చింతల యాదగిరిలు నూతన బోర్ వెల్స్ ను ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ కొరబోయిన మంజుల కాశీనాథ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్, హాజరై నూతన బోర్ వెల్స్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ బోర్ వెల్స్ కార్యాలయం ప్రారంభోత్సవం లో గ్రామ పురోహితులు కృష్ణ శర్మ మంత్రోచ్ఛారణలతో పూజ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొని కొబ్బరికాయలు కొట్టి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అరుణ కృష్ణ గౌడ్, మాజీ సర్పంచ్ ఉమా రాజా గౌడ్, మాజీ ఉపసర్పంచ్ చెన్నయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవన్నగారి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్, ఆశన్న గారి అంజయ్య, స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న ఆవిష్కరణలకు అవకాశం

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః** ప్రత్యేక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇన్నోవేటర్ సెల్ ఏర్పాటు చేసిందని నుంచి గృహిణి నుంచి పాఠశాలలు, కళాశాలల స్థాయి విద్యార్థులు ,విద్యావేత్తలు వ్యవసాయదారులు ఎవరైనా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొన వచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు.జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వినూ త్న ఆవిష్కరణలు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 3 ఆగస్టు 2024 అన్నారు. జిఎం ఇండస్ట్రీస్ ప్రశాంత్ కుమార్, డిడి సాంఘీక సంక్షేమాధికారి అఖిలేష్, రెడ్డి, బిసి సంక్షేమాదికారి జగదీష్, జిల్లా అధికారులుజిల్లా సైన్స్ అధికారి సిద్దారెడ్డి, ఇడిఎం ఉదయ్, ఇంటింటా ఇన్నోవేషన్ కో ఆర్డినేటర్ సాయి శ్రీజ సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ చౌరస్తాను స్ఫూర్తి కేంద్రంగా తీర్చిదిద్దండి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** సిద్ధిపేట ఎల్కతుర్తి రహదారి విస్తరణలో భాగంగా ములుకనూరులోని అంబేద్కర్ విగ్రహం, పక్కనే ఉన్న అమరవీరుల స్థూపం ప్రాంతాన్ని స్ఫూర్తి కేంద్రంగా తీర్చిదిద్దాలని జెఎసి నాయకులు కోరుతున్నారు. శుక్రవారం కరీంనగర్‌లో రోడ్లు భవనాల శాఖ ఇఇ కృష్ణారెడ్డి, డిఇ మనోహర్‌లకు వినతి పత్రం అందజేసారు. త్వరలోనే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపం తొలగించవద్దని విన్నవించనున్నట్లు తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ జెఎసి ఛైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి జెఎసి ఛైర్మన్ ద్యాగల సారయ్య, డా. ఎదులాపురం తిరుపతి, చెప్యాల ప్రకాష్, ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి, రేణికుంట్ల బిక్షపతి, కండె సుధాకర్, ముప్పు రమేష్ పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక పనులు మానుకోవాలి

**ప్రజాపక్షం/ఏటూరు నాగారం:** మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలినీ చట్ట వ్యతిరేక పనులు మానుకోవాలని ఏటూరు నాగారం ఎస్సై ఎస్కే తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని వై జంక్షన్. ఆర్టీసీ బస్టాండ్, ములకట్ట బ్రిడ్జి వద్ద శుక్రవారం ఎస్సై తాజుద్దీన్, సిఆర్పిఎఫ్, సివిల్ పోలీస్ సిబ్బందితో స్నిపర్ డాగ్ తో వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానితుల ను అదుపులోకి తీసుకొని విచారించి వదిలేశారు.ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ గారి ఆదేశాల మేరకు ఏటూరు నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ గారి పరిశీలనలో సీఐ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై ఎస్కేతాజుద్దీన్ డాగ్ తో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** సరదాగా ప్రారంభమైన డ్రగ్స్ వాడకం వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ తో పాటు నూతన చట్టాలు, సైబర్ నేరాల పట్ల అవగాహన నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో ఏర్పడే దుష్పరిణామాలు గురించివివరించారు.